నవభూమి
జిల్లా అనుబంధం
03 అక్టోబర్,2024 గురువారం | పేజీలు:5
www.epaper.navabhoomi.in

## రావూస్ కళాశాలలో గాంధీ
# జయంతి వేడుకలు

- ప్రభుత్వ వైద్యశాలలో స్వచ్ఛతా హి సేవ.. స్వచ్ఛభారత్ కార్యక్రమం
- గాంధీజీ ఆశించిన సత్యం, అహింస మార్గంలో అడుగులు వేద్దాం
- బాపూజీ జీవిత చరిత్ర భారతీయులందరికీ స్ఫూర్తిదాయకం
- రావుస్ డిగ్రీ కళాశాల సీఈవో తిరుమలరెడ్డి





**ఎమ్మిగనూర్ టౌన్ :** జాతిపిత మహాత్మా గాంధీ నిరాడంబర జీవితానికి ఉన్నత విలువలకు నిలువెత్తు నిదర్శనమని రావుస్ కళాశాల సీఈవో తిరుమల్ రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో సీఈఓ తిరుమలరెడ్డి అధ్యక్షతన జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి కళాశాల సీఈఓ మరియు ప్రిన్సిపల్,అధ్యాపక బృందం నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీజి సత్యం, అహింస మార్గాలను చేపట్టి దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి స్వాతంత్రాన్ని తెచ్చి పెట్టారని విద్యార్థులకు గుర్తు చేశారు. మహాత్మా గాంధీ చేపట్టిన స్వాతంత్ర ఉద్యమాలలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం భారతదేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలుగా చరిత్ర పటంలో లిఖించబడ్డాయని కొనియాడారు. గాంధీజీ కలలు కన్నా స్వరాజ్య పరిపాలనపై దృష్టి సారించాలని ఆమహాత్ముడు అవలంబించిన సత్యం, అహింస మార్గాలను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకుని బాపూజీ బాటలో పయనించాలని విద్యార్థులను కోరారు.తరువాత ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు గాంధీజీ జీవిత చరిత్రలు, కవితలు, పాటలు వినిపించి బాపూజీ పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.అలాగే మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని సామాజిక సేవ లక్ష్యంతో రావూస్ కళాశాల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో వివిధ పిచ్చి మొక్కలను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిసరాలను శుద్ధి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మినూరు ప్రభుత్వ వైద్యశాల అధికారులు, నర్స్ లు, కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్, కోఆర్డినేటర్ మరియు కల్చరల్ ప్రోగ్రామ్ ఇన్చార్జి విజయ్ కుమార్, కల్చరల్ ప్రోగ్రామ్ స్క్రిప్ట్ రైటర్ పాల్ రాజు సీనియర్ అధ్యాపకులు గోరంట్ల, వెంకటేశ్వర్లు, నూర్ భాషా,రామకృష్ణ,నరసింహులు, వీరేష్,నందిని, విజయరాజు,అన్నపూర్ణ, ఈరేషమ్మ, శృతి ప్రియా, సంపత్, ధనుంజయ, గోవిందు, సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


# హెూరాహెూరీగా రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

**ఖమ్మం-నవభూమి:** వరంగల్ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-19 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు హెూరాహెూరీగా జరుగుతున్నాయి. మొగిలిచర్ల మైదానంలో బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆదిలాబాద్ జట్టుపై ఖమ్మం జట్టు గెలుపొందింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆదిలాబాద్ జట్టు 29.3 ఓవర్లలో 109 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఖమ్మం జట్టు 30.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కోమటిపల్లి మైదానంలో ఖమ్మం, నిజామాబాద్ జట్ల మధ్య మ్యాచ్ గురువారం జరగనుంది.



## ఉరుకుంద ఈరన్న స్వామివారికి
# లక్ష పుష్పార్చన పూజ





**కౌతాళం, అక్టోబర్02 (నవభూమి న్యూస్):** మండలంలోని ఉరుకుంద గ్రామంలో కొలువై ఉన్న ఈరన్న స్వామి వారికి మొదటిసారిగా "లక్ష పుష్పర్చన" పూజను దేవస్థాన అర్చకులు, సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం అమావాస్య రోజున ఘనంగా నిర్వహించారు. ఈ లక్ష మల్లెపూలను కర్నూల్ పట్టణానికి చెందిన మురహరి వెంకటేశ్వర్లు శెట్టి దంపతులు బెంగళూరు నుండి వారి స్వంత వ్యయంతో తెప్పించి పూజలో పాల్గొన్నారు.ఈ పూజ కార్యక్రమంలో దేవస్థాన డిప్యూటీ కమిషనర్, మండల తహసిల్దార్ కార్యనిర్వాహనాధికారి మేడేపల్లి. విజయరాజు, కౌతాళం శ్రీ మల్లికార్జున, దేవస్థాన సూపరింటెండెంట్లు మల్లికార్జున, వెంకటేశ్వరరావు, సిబ్బంది వీరేష్, కిరణ్, కుమార్, వేదంపండితులు మరియు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యనిర్వాహనాధికారి మాట్లాడుతూ ఈ లక్ష పుష్ప అర్చన పూజ భక్తుల విరాళం తో ప్రతీ అమావాస్య రోజు ఉదయం 9 గంటలకు ప్రారంభమై మూడుగంటల పాటు భక్తులు సమక్షంలో జరుగుతుందని తెలియచేశారు. అమావాస్య కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిట లాడింది.

- పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

## గాంధీజీ జీవితంఆలోచనలు, బోధనలు నేటి తరానికి కాక రాబోయే తరాలకి కూడా స్ఫూర్తి దాయకం

**జెసి .టి నిషాంతి**





**అమలాపురం. అక్టోబర్2.(నవ భూమి ప్రతినిధి)** గాంధీజీ జీవితం వారి ఆలోచనలు బోధనలు నీటి తరానికి కాక రాబోయే తరాలకు కూడా స్ఫూర్తిదాయకమని. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి. పేర్కొ న్నారు. బుధవారం జాతి పిత మహాత్మా గాంధీ 155వ . జన్మదినం సందర్భంగా బుధవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణం లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుజరాత్ లోని పోరుబందర్లో ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన గాంధీజీ అహింస అనే ఆయుధంతో బ్రిటిష్ వారిని తరిమికొట్టి మహా త్ముడయ్యాడన్నారు గాంధీజీ ఒక వ్యక్తి కాదని. ఒక ఉద్య మం,ఒక పోరాటశక్తి, సత్యం, శాంతి, అహిం సలే ఆయుధం గా భారత దేశాన్ని ఒక తాటిపై నడి పించి, బ్రిటిష్ సామ్రా జ్యా న్ని గడగడలాడించిన ధీశాల ని. ఆ మహానీయుని త్యాగ ఫలితమే ఈరోజు మనం అందరం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కడలి కాశీ విశ్వేశ్వరరావు, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ కలెక్టరేట్ సిబ్బంది పాల్గొ న్నారు

## 9 తేదీ వరకు మద్యం దుకాణాల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు

**కోసిగి.అక్టోబర్2 (నవభూమి )** రాష్ట్ర ప్రభుత్వం 2024 సంవత్సరం కు సంబంధించి కొత్త మద్యం పాలసీని అమలులో కి తెచ్చిందని ప్రస్తుతం ఉన్న పాలసీని రద్దు చేసి కొత్త పాలసికి శ్రీకారం చుట్టింది.ఈ పాలసీ ప్రకారం ప్రవేట్ వ్యక్తులకు మద్యం షాపులు అప్పగించ నున్నట్లు తెలిపారు.ఆసక్తి కలిగిన వారు ఎవరైనా సరే ఈ నెల 9 వ తేదీ వరకు మద్యం దుకాణాల కొరకు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవచ్చునని కోసిగి సర్కిల్ ఎక్సైజ్ సీఐ భార్గవ్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోసిగి సర్కిల్ కు సంబంధించి నాలుగు మద్యం షాపులు ప్రభుత్వం కేటాయించిందని ఇందులో కోసిగి మండలానికి రెండు, పెద్దకడబూర్ మండలానికి రెండు కేటాయించారన్నారు.ఇందు కోసం దరఖాస్తు చేసుకునే వారు 2 లక్షల రూపాయలు డిపాజిట్ ముందుగా చెల్లించ వలసి ఉంటుందని తెలిపారు.ఈ నెల12 వ తేదీన మద్యం దుకాణాలు కేటాయించడం జరుగుతుందని ఒక్కరే దరఖాస్తు చేసుకుంటే వారికే కేటాయిస్తారని , ఇద్దరు కానీ అంతకంటే ఎక్కువ మంది ఉంటే లక్కీ డిప్ ద్వారా మద్యం షాపులు కేటాయించ నున్నట్లు తెలిపారు.షాప్ దక్కించుకున్న వారు మొదటి సంవత్సరం. 65 లక్షల రూపాయలు ఆరు కంతులలో ప్రతి రెండు నెలలకు ఒక సారి ప్రభుత్వానికి చెల్లించ వలసి ఉంటుందన్నారు.అలాగే రెండవ సంవత్సరం71 లక్షల 50 వేల రూపాయలు చెల్లించాలని ఇది కూడా ఆరు కంతులలోనే ప్రతి రెండు నెలలకు ఒక సారి ప్రభుత్వ నికి చెల్లించ వలసి ఉంటుందన్నారు.ప్రభుత్వం కు చెల్లించిన దరఖాస్తు ఫీజు డిపాజిట్ డబ్బులు తిరిగి ఇవ్వబడదని తెలిపారు. కనుక ఎవరైనా ఆసక్తి గలవారు డబ్బులు వుండి మద్యం షాపు కొరకు దరఖాస్తు చేసుకోవడానికి ఇబ్బంది కలిగితే కోసిగి ఎక్సైజ్ స్టేషన్ కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఒక ఫోటో ఏదైనా ఐడి ప్రూఫ్ తెస్తే దరఖాస్తు చేయడానికి సహాయ పడగలమని తెలిపారు.



### ఘనంగా శ్రీకృష్ణదేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ

# 49వ వార్షికోత్సవ వేడుకలు













**పూతలపట్టు, అక్టోబర్2 (నవ భూమి):** మంగళ్ విద్యాలయం పేటమిట్ట గ్రామమునందు 49వ శ్రీకృష్ణదేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. గ్రామీణ ప్రాంతంలో ప్రతిభ కలిగిన ఎంతోమంది పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలనే నేపంతో పాటూరి రాజగోపాల్ నాయుడు స్ఫూర్తితో డాక్టర్ గల్లా రామచంద్ర నాయుడు శ్రీకృష్ణదేవరాయ విద్యాసాంస్కృతిక సంఘాన్ని స్థాపించి అందులో ఎంతో మంది దాతలను భాగస్వాములుగా చేసి, పదవ తరగతిలో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు మరియు ఇంటర్, డిగ్రీ , బీటెక్, సి ఎ మొదలైన కోర్సుల్లో ప్రతిభ కనబరిచిన 200 మంది విద్యార్థినీ విద్యార్థులకు 40 లక్షల రూపాయలు ఉపకార వేతనాలను అందించారు. గల్లా అరుణ కుమారి మాట్లాడుతూ ఇటీవల తాను రాసిన స్వీయ చరిత్ర పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఆ పుస్తకం మొదటి ముద్రణలోని 5000 పుస్తకాలు అమ్ముడయ్యాయి. ఆ పుస్తకాల ద్వారా వచ్చిన నగదును అక్షరాల 50 లక్షల రూపాయలు పేద విద్యార్థుల చదువుకు ఉపయోగపడాలనే సదుద్దేశంతో ఆ మొత్తాన్ని ట్రస్టుకు విరాళంగా అందించడానికి చాలా సంతోషపడుతున్నామని అదేవిధంగా ఇది నా డబ్బు కాదు ఐదువేల మంది చేతుల ద్వారా విరాళంగా అందించారు. ఇందులో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డబ్బులు కూడా ఉన్నది అని తెలియజేశారు.మరియు ఈ సంస్థ ద్వారా లబ్ధి పొందుతున్న విద్యార్థులు అందరూ కూడా ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని దీవిస్తున్నానని తెలియజేశారు.అమర రాజా సంస్థల అధినేత గల రామచంద్ర నాయుడు మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల అభ్యున్నతే ధేయంగా 1968లో 1000 రూపాయల పెట్టుబడితో ఈ ట్రస్ట్ ను స్థాపించగా నేడు. 10 కోట్ల వరకు చేరిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో స్థిరపడి ఈ సంస్థకు మరింత చేయూతనిస్తే మరి కొంతమందికి సహాయం చేయవచ్చని సూచించారు. ఈ ట్రస్ట్ కు విరాళాలు అందజేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.శ్రీ కృష్ణ దేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ అధ్యక్షురాలు డాక్టర్ గౌరనేని రమాదేవి మాట్లాడుతూ లబ్ధి పొందినవిద్యార్థులందరూ చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసినటువంటి.మాజీ టిటిడి జేఈవో కె.యస్.శ్రీనివాస రాజు , మాట్లాడుతూ వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి ఆదుకుంటున్న గల్లా కుటుంబాన్ని ముందుగా అభినందించారు. ఈ సంస్థకు విరాళాలు ఇచ్చి తమ దాతృత్వాన్ని దాటుతున్న వారందరినీ అభినందించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.అలాగే పిఈసివిశ్వవిద్యాలయ ప్రో ఛాన్సలర్ జవహర్ దొరస్వామి మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్య ఎంతైనా అవసరం అని గుర్తించి ,గల్లా రామచంద్ర నాయుడు పేద విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికిఎదగాలని ఉద్దేశంతో ఈ సంస్థను స్థాపించి ఉపకార వేతనాలు అందించడం ఎంతో ప్రశంసనీయం అని మెచ్చుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఘనంగా అలరించాయి, ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత నామిని మహదేవ నాయుడు, సతీష్ రాళ్ళపల్లి, గల్లా రాజశేఖర్,బాలాజీ కిరణ్ ,ఉమాకాంత్, పేటమిట్ట గ్రామ సర్పంచ్ గల్లా రాధాక్రిష్ణ ,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, దాతలు, పుర ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోండి: సర్పంచ్ నాగమణి





**కూనవరం-నవభూమి న్యూస్ :-** కూనవరం మండలం పెద్దార్కుర్ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద ఆర్కుర్ గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా సర్పంచ్ అధ్యక్షతన ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో నివసించే రైతులకు, రైతు కూలీలకు ఉపయోగపడే విధంగా పనులు గుర్తించాలి అని సర్పంచ్ నాగమణి అన్నారు. రైతులకు సంబంధించిన భూమి సదును ,చిన్న నీటి చెరువులు, పొలం గట్లు, చిన్న పొదలు తొలగింపు తదితర పనులను గుర్తించి పేద ప్రజలకు ఉపాధి కల్పించడమే కాకుండా, వారికి ఉపయోగపడే విధంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని అధికారులు ఉపయోగించాలి అని ఆ విధంగా ప్రపోజర్స్ తయారుచేసి శ్రామిక జీవులకు ఉపాధి కల్పించడంతోపాటు చిన్న సన్నకారు రైతులకు ఉపయోగకరంగా ఉండాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శివకుమార్ ,వీఆర్వో పైదా రాజారావు, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు

## శ్రీ బంగారమ్మ అవ్వ దేవాలయం అన్నదానం

**ఎమ్మిగనూరు,అక్టోబర్ 02(నవభూమి):** నందవరం మండల కేంద్రములో శ్రీ బంగారమ్మ అమ్మ దేవాలయం నందు అమావాస్యను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా శ్రీ మాతా బంగారమ్మ అవ్వ దేవాలయం నందు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఇదేవిధంగా దాతలు, భక్తుల సహాయ సహకారాలతో ప్రతి అమావాస్యకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్ణయించడం జరిగిందని తెలియజేశారు. బుధవారం అమావాస్య సందర్భంగా మొదటి సారి మాలే సూర్యనారాయణ శెట్టి కుమారుడు మాలే గురు రాజ్ శెట్టి అన్నదాన కార్యక్రమానికి విరాళం అందించారు. ఇదేవిధంగా దాతలు స్వచ్ఛందంగా వచ్చి ధన, ధాన్య రూపేనా విరాళాలు అందించి అమ్మవారి ఆలయం నందు నిర్వహించు అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా విజయవంతం చేయవలసినదిగా విన్నవించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వందల సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వాసవిమాతకు శరన్నవ రాత్రుల శోభ

- **నేటి నుంచి అమలాపురంలో దసరా ఉత్సవాలు**

**అమలాపురం అక్టోబర్ 2( నవభూమి** జిల్లా ప్రతినిధి)దసరా వచ్చిందంటే ఒకటే సరదా. జాతీయస్థాయిలో జరుపుకునే వేడుకలలో దసరా ఒకటి. ఈ దసరా వేడుకలకు. ఎంతో విశిష్టమైన చరిత్ర ఉంది ప్రభుత్వము కూడా దసరా సెలవులు ప్రకటించడంతో ఇతర ప్రాంతాలలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులు విద్యార్థులు కార్మిక కర్షకులు, వ్యాపారులు వారి వారి స్వగ్రామాలకు చేరుకుంటారు ఈ నేపథ్యంలో. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దసరా వేడుకలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారము నుంచి ప్రారంభమయ్యే ఈ దసరా ఉత్సవాలు ఈనెల 12వ తేదీతో ముగియనున్నాయి.దసరా పండుగ ప్రత్యేకత. శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వీజము నవమి వరకు మొదలుకొని 9 రాత్రులను శరన్నవరాత్రులుగా వ్యవహరిస్తారు. కృతయుగమున సుకేతనుడు అనే రాజు తన జాతులచే రాజ్య భ్రష్టుడై భార్యతో కూడా అడవులు తిరుగుతూ కష్టాలను అనుభవిస్తుండగా అంగీరసుడు అనే రుషి అతనికి నవరాత్రి పూజావిధులను ఉపదేశించాడు. అతడు మహర్షి చెప్పిన విధంగా తన ఐశ్వర్యాన్ని గత వాడుకలో ఉంది. ఈ కథను బట్టి దుర్గా, లక్ష్మీ, సరస్వతి వీరిలో ఒక్కొక్క దేవిని మూడేసి దినములు పూజిస్తారు ఈ తొమ్మిది రాత్రులందు పూజించుటకు వీలుకాని పక్షంలో చివరి రోజైన నవమి నాడు విద్యాపీఠమున పుస్తకములను పెట్టి త్రయమును పూజిస్తారు. అట్లు పూజించిన రోజు నవమి రోజు అని పిలుస్తారు. అదే రోజు ఆయుధ పూజ కూడా నిర్వహిస్తారు ఆ మరునాటి రోజును విజయదశమి రోజు ఆలయంలో అమ్మవారికి ఒక్కో రోజు ఒక అలంకారం చేస్తారు. పదో రోజు దసరా పండుగను విజయదశమి అంటారు. తెలుగు ప్రజలు దసరాను పది రోజులపాటు నిర్వహించుకుంటారు. శుధ్య పాడ్యమి నుండి ఆశ్వీజం నవమి వరకు తొమ్మిది రోజులు నవరాత్రులు పదో రోజు విజయదశమి కలిసి దసరా అని పిలుస్తారు. ఇది ముఖ్యంగా శక్తి ఆరాధనకు ఇచ్చే పండుగ. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. ఈ వేడుకల్లో బొమ్మల కొలువు ప్రదర్శన ప్రత్యేకతను కథను చాటుతుంది. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రావణుడిపై రాముడు విజయం సాధించిన సందర్భమే కాక, పాండవులు వనవాసం వెళుతూ షమీ వృక్షం పైదాచిన వారి ఆయుధాలను తిరిగి తీసిన రోజుగా కథ వాడుకలో ఉంది. ఈ సందర్భంగా రావణ వధ, జమ్మి ఆకుల పూజ చేయడం జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతని వధించి విజయం సాధించిన రోజుగా విజయదశమి రోజున ప్రజలు ప్రత్యేక పండుగను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తూనే ఉంది.దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి. అమలాపురం పట్టణ పరిధిలోని అమ్మవారిశాలలో ఉత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఉత్సవాలలో భాగంగా అమ్మవారు ఒక అలంకారం చొప్పున భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు..మూడవ తేదీ నుండి 12వ తేదీ వరకు ఈ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది ఈ నవరాత్రులలో విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఏ రూపంలో అలంకరిస్తారు ఇచ్చట శ్రీ వాసవి మాతను కూడా ఆయా రూపాలలో అలంకరించడం జరుగుతుంది. మూడవ తేదీ వాసవి మాతగా నాలుగో తేదీ గాయత్రీ దేవిగా ఐదవ తేదీ అన్నపూర్ణ దేవిగా ఆరవ తేదీ శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా ఏడవ తేదీ శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా ఎనిమిదవ తేదీ శ్రీ మహాలక్ష్మి దేవిగా 11వ తేదీ శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా 12వ తేదీ శ్రీ రాజరాజేశ్వరి దేవిగా విశేష అలంకారాలతో భక్తులకు దర్శనం ఏమన్నారు మూడో తేదీ ఉదయం 9 గంటలకు ఆర్యవైశ్య మహిళలచే భారీగా 108 కలసములతో గడియార స్తంభం



వద్ద నుండి ఊరేగింపుగా వచ్చి ఆ యొక్క అభిషేకముల జలములతో అమ్మవారి ఉత్సవమూర్తికి అభిషేకము ఐదో తేదీ సామూహిక లలిత సహస్ర పారాయణం 9వ తేదీ నుండి పదో తేదీ వరకు రాత్రి ఆరు గంటల నుండి 8 గంటల . శ్రీమాన్ సుందర శ్రీనివాస్ దాస్ ప్రభు జి అంతర్జాతీయ కృష్ణా మందిర్ ఏపీ అధ్యక్షులు వారిచే శ్రీమద్ భాగవత ప్రవచనం గావించబడును ఈ కార్యక్రమంలో తో పాటు పలు రకాల అలంకరణతో అమ్మవారు దర్శనమిచ్చేదురు కావున ఈ యొక్క కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని అమ్మవారిని దర్శించి ధరించవలసినదిగా ఈ ఉత్సవాలని విజయం వంతం చేయాలని ఆర్యవైశ్య సంఘ కమిటీ . సభ్యులు నవ భూమి ప్రతినిధికి వెల్లడించారు..

# పుట్టెడు శోకం.. బతుకు భారం

**కళ్యాణదుర్గం-నవభూమి:** చిన్న కుటుంబం. సాఫీగా సాగిపోతున్న జీవితం.

అనుకోని రోడ్డు ప్రమాదం ఆ కుటుంబాన్ని కష్టాల్లోకి నెట్టింది. ఇంటి పెద్దను మంచానికే పరిమితం చేసింది. ఒక్కసారిగా ఆనందాలు దూరమయ్యాయి. తండ్రి నిస్సహాయ స్థితిలో పడి ఉండటాన్ని చూస్తూ పసి మనస్సులు తల్లడిల్లిపోతున్నాయి.

ముగ్గురు ఆడ పిల్లలను పోషించలేక ఆ తల్లి గుండె శోకంతో బరువెక్కింది. రోజులు గడిచే కొద్దీ పూట గడవటం భారమైంది. కష్టకాలంలో ఆపన్న హస్తం అందించాలని ఆ చేతులు అర్తిస్తున్నాయి. కళ్యాణదుర్గం పట్టణంలోని రామస్వామి కాలనీలో నివాసం ఉంటున్న శ్రీనివాసులు, విశాలమ్మకు ముగ్గురు కుమార్తెలు.

పెద్ద కుమార్తె చైత్రసాయి ఏడో తరగతి, రెండో కుమార్తె ఘణశ్రీ ఐదో తరగతి, భవ్యశ్రీ మూడో తరగతి చదువుతున్నారు. శ్రీనివాసులు ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసేవారు. రూ.15లక్షలు అప్పు చేసి ఇల్లు కట్టుకున్నారు. ఉన్నంతలో భార్య, పిల్లలను పోషించుకునేవారు.

గతేడాది నవంబర్ 14న గుండ్లపల్లి నుంచి ద్విచక్ర వాహనంలో వస్తుండగా ఎదురుగా మరో ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో అతని తలకు గాయమైంది. వైద్యులు పరీక్షించి మెదడులో రక్తం గడ్డ కట్టిందని చెప్పారు. శస్త్రచికిత్స చేశారు. ఆ తర్వాత అనంతపురం, బెంగళూరులోని ఆసుపత్రుల్లో వైద్యం అందించారు. అయినా నయం కాలేదు. వైద్యం కోసం విశాలమ్మ రూ.15లక్షల వరకు అప్పు చేశారు. అప్పులిచ్చిన వారు తిరిగి కట్టాలని ఒత్తిడి తెస్తున్నారు.

ఎటువంటి ఆసరా లేదు. భర్తకు పాలు తీసుకురావడానికి కూడా డబ్బులు లేవని కంటతడి పెట్టారు పిల్లల చదువులు, భవిష్యత్తును తలచుకొని రోధిస్తున్నారు. వీరి దీనగాథను చూసి



చలించిన బ్యాంకు ఉద్యోగి లోకేశ్, అధ్యాపకుడు బాపూజీ, ఎంఈవో శ్రీధర్, ఉపాధ్యాయులు అశోక్, మంజునాథ్ తదితరులు రూ.8వేల విలువైన సరకులు, రూ.12వేల నగదు అందజేశారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఆపన్న హస్తం అందించి ఆదుకోవాలని విశాలమ్మ వేడుకొంటున్నారు.

## సీఐ కృష్ణయ్యనును కలిసిన.. ఆటో డ్రైవర్లు



**అద్దంకి, అక్టోబర్ 2 ( నవభూమి )** అద్దంకి పట్టణంలో నూతనంగా ఎన్నుకున్న శ్రీ ప్రసన్నాంజనేయ నేస్తమా ఆటో యూనియన్ కమిటీ సభ్యులు బుధవారం సర్కిల్ పోలీస్ స్టేషన్ నందు సిఐ కృష్ణయ్యను కలసి ఆటో డ్రైవర్ల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. సీఐను కలిసిన వారిలో యూనియన్ ప్రెసిడెంట్ చక్రవర్తి, వైస్ ప్రెసిడెంట్ బుల్లయ్య, సెక్రటరీ చందు, ట్రెజరీ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ సురభి రాంబాబు, దొండపాటి రాజా, ట్రెజరీ సులోమాను, ఆర్గనైజర్ రమణయ్య, కోటేశ్వరరావు, అంకరాజు, మార్కు, శీను, శ్యాము, ప్రదీప్, యేసు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపులకు దరఖాస్తులు స్వీకరణ: ఎక్సేంజ్ సిఐ భవాని



**అద్దంకి, అక్టోబర్ 2 ( నవభూమి )** అద్దంకి ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న ఐదు మండలాలలో మద్యం షాపులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ భవాని బుధవారం తెలియజేశారు. నియోజకవర్గం మొత్తం మీద 23 మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. వాటిలో అద్దంకి పట్టణంలో ఐదు, రూరల్ లో రెండు, సంతమాగులూరు లో 5, పంగులూరులో మూడు, కొరిశపాడు లో నాలుగు, బల్లికురవలో నాలుగు మద్యం షాపులకు అవకాశం ఉన్నట్లు సీఐ భవాని తెలియజేశారు. ఈనెల తొమ్మిదో తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జరుగుతుందని ఆమె చెప్పారు. 11వ తేదీన జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో మద్యం షాపులు ఎంపిక ప్రక్రియ జరుగుతుందని సీఐ భవాని తెలియజేశారు.

## ప్రజలకు అందుబాటులో ఆర్టీసీ బస్సులు... డిపో మేనేజర్ రామ్మోహన్ రావు

**అద్దంకి, అక్టోబర్ 2 ( నవభూమి )** అద్దంకి దసరా పండగ సందర్భంగా అద్దంకి డిపో నుంచి ప్రజలకు అందుబాటులో ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ రామ్మోహన్ రావు బుధవారం తెలియజేశారు. అద్దంకి డిపో నుండి హైదరాబాద్ తో పాటు ఆయా గ్రామాలకు నిరంతరం సర్వీసులు ఉంటాయని ఆయన చెప్పారు. మొత్తం 62 బస్సులు తిరుగుతాయని రామ్మోహన్ రావు తెలిపారు.ప్రయాణికుల నుంచి ఎలాంటి అదనపు చార్జీలు ఉండవని తెలియచేశారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని ప్రజలందరూ ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని ఆయన కోరారు.



## ఇక నుండి నడి రోడ్డుపై

# మద్యం షాపులు

**మాడుగుల అక్టోబర్ 3 నవ భూమి** ఇక నుండి నడి రోడ్డు పైనే మద్యం అమ్మకానికి ప్రభుత్వ సిద్ధం అవుతుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న పేర్కొన్నారు.బుధవారం అయిన మాట్లాడుతూ గత ప్రభుత్వ తీసుకు వచ్చిన మద్యం విధానాలకు స్వస్తి పలుకుతూ కూటమి ప్రభుత్వ నాణ్యత ఎక్కువ ధర తక్కువ పేరుతో నూతన మద్యం పాలసీని చంద్రబాబు ప్రభుత్వం తీసుకు వస్తుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మద్యం విధానంతో మందు బాబులు ఆనంద పడుతున్నారు.రాష్ట్ర జనాభాలో 11.9 శాతం మంది మద్యం ప్రియులు గా ఉన్నట్లు అంచనా. రూ.99 కే క్వార్టర్ బాటిల్ దుకాణాల్లోకి రానుంది. ఈ ప్రభుత్వం తక్కువ ధరతో అందించ బోయే మద్యంలో నాణ్యత ఎంత ఉంటుంది , అసలు మందు బాబులకు కిక్కు ఎక్కుతుందా?, లేదా? అనేదీ చూడాల్సి ఉంది!. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దు చేస్తూ చంద్రబాబు ప్రభుత్వం ఇటీవల ఆర్డినెన్స్ తీసుకొచ్చింది.దాని స్థానంలో ప్రైవేట్ మద్యం దుకాణాలకు అనుమతినిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (సెబ్)ను ఇటీవల రద్దు చేసింది. దీంతో ప్రైవేట్ మద్యం దుకాణాల నిర్వహణకు అడ్డంకులు తొలగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మద్యం దుకాణాలు నడవగా,ఇక నుంచి పూర్తిగా అవి ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3,736 మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలన్న అంచనాతో ప్రభుత్వం ఉంది. వీటిని లాటరీ విధానంలో టెండర్ల ద్వారా భర్తీ చేస్తామని చెబుతున్నారు. నాలుగు స్లాబ్ లు విధానంతో మద్యం టెండర్లను ప్రభుత్వం పిలిచే ఆలోచనలో ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలు చేబుతున్నాయి.ఈ స్లాబ్లకు రూ.50 లక్షల నుంచి 85 లక్షల వరకు దుకాణాల ఫీజును ఖరారు చేసే అవకాశం ఉందని తెలిపారు. నూతన మద్యం విధానంలో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రైవేట్ మద్యం దుకాణాల తలుపులు తెరిచే ఉంటాయని ప్రభుత్వ చెబుతుంది. నూతన మద్యం విధానంపై ఆరు రాష్ట్రాల్లో మంత్రి వర్గ ఉప సంఘం తిరిగి అధ్యాయనం చేసి నివేదికను సీఎం చంద్ర బాబుకు పంపింది. అన్నీ అనుకూలిస్తే ఈనెల నుంచే నూతన మద్యం పాలసీ అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమైపోయిందని తెలిపారు.దీంతో చాలా చోట్ల ఇప్పటికే మద్యం దుకాణాల్లో 'నోస్టాక్ బోర్డులు'పెట్టె స్తున్నారని తెలిపారు.అయితే నూతన మద్యం పాలసీ పై ప్రజాసంఘాలు ఉద్యమ సిద్దమౌతున్నారు. నూతన మద్యం విధానాన్ని సవరించాలని, మద్యం దుకాణాల సమయం, సంఖ్య కుదించాలని ప్రజాసంఘాలు డిమాండ్ ముందుకు వస్తుందని తెలిపారు. ఆదిలోనే ప్రభుత్వానికి ఉద్యమ సెగ ఎదురు ఆవుందని తెలిపారు. మద్య పానం వల్ల నేరాల సంఖ్య పెరుగుతాయని ప్రజాసంఘాలు తెల్చి చేబుతున్నాయి.కొత్త మద్యం పాలసీని వ్యతిరేకిస్తున్నాయి.నాడు మద్యాన్ని దశల వారీగా నిషేధిస్తామంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మరిచి దాని ధరలు పెంచి విక్రయించగా ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు.అయితే ఇప్పుడు అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మద్యాన్ని నిషేధించకపోగా దుకాణాల సంఖ్యను పెంచడం, రూ.99 కే క్వార్టర్ సీసా అందించాలని నిర్ణయించడాన్ని తీవ్రవ్యతిరేఖత వస్తుంది.ప్రభుత్వం నాణ్యమైన మద్యం అందించినప్పటికీ, దాని ద్వారా పూర్తిగా మద్యం ప్రియుడు కిక్కు ఎక్కిన మత్తులో హింసాత్మక చర్యలకు పాల్పుడితె అది ప్రజల ప్రాణాలను తీసినట్లు కాదా. గత ప్రభుత్వ హయాంలో నాసిరకం మధ్య తాగి 30 వేల మంది చనిపోయారని, 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని అన్నారు . ఎన్నికల సమయంలో కూటమి నేతలు మొసలి కన్నీరు కార్చి ప్రచారం చేశారు. కానీ అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లో ఆయా బాధిత కుటుంబాలకు ఏ ఒక్కరికీ న్యాయం చేయలేదు.అన్ని ప్రధాన శాఖలకూ శ్వేత పత్రాలను విడుదల చేసిన ప్రభుత్వం మద్యం విధానంపై ఎందుకు శ్వేతపత్రం విడుదల చేయలేదని ప్రశ్నించారురాష్ట్ర వ్యాప్తంగా 2,756 మద్యం దుకాణాలను ప్రభుత్వ అధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో 12 వేల మంది సూపర్ వైజర్లు, సేల్స్ మేన్లను అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగులుగా నియమించారు. ప్రతి మద్యం దుకాణానికి ఒక



సూపర్ వైజర్, ఇద్దరు సేల్స్ మేన్లు ఉన్నారు. ఒక్కో సూపర్ వైజర్కు రూ.14 వేలు, సేల్స్ మేన్ కు రూ.12 వేల చొప్పున వేతనం చెల్లించేవారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని గత ప్రభుత్వం నుంచి సూపర్ వైజర్లు, సేల్స్ మేన్లు అందోళన చేసినప్పటికీ, అమలుకు నోచుకోలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దు చేసి, ప్రైవేట్ మద్యం దుకాణాలకు అనుమతిస్తూ ఆర్డినెన్స్ తెచ్చింది. దీంతో అక్కడ దుకాణ యజమానికి చెందిన వ్యక్తులను సొంతంగా పెట్టుకుంటారు. ప్రభుత్వ మద్యం' దుకాణాల్లో పని చేసిన 12 వేల మంది అవుట్ సోర్సింగ్ సిబ్బంది నడిరోడ్డున పడనున్నారు. మరి వీరి సంగతి ఏమిటని ప్రశ్నించారు ఉపాధి లేక ఉద్యోగాలు రాక తప్పనిసరి పరిస్థితుల్లో మద్యం దుకాణాల్లో పని చేసిన నిరుద్యోగుల సంగతి ఏమిటని ప్రశ్నించారు? ఏ ప్రభుత్వం ఆదికారం లోకి వచ్చిన మద్యం పైనే రాష్ట్ర అబివృద్ధి అదారపడి ఉన్నట్లు చేబుతున్నారు. నూతన మద్యం విధానంపై అర్ధవంతమైన చర్చలు నిర్వహించి ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాలని ప్రజాసంఘాలు ఐక్య వేదిక హెచ్చరిస్తుంది. గుడి,బడి, జాతీయ రహదారుల వద్ద మద్యం షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.ఇప్పటి వరకు మద్యం షాపుల్లో పని చేసిన ఉద్యోగులకు స్పష్టమైన ఉపాధి అవకాశాలు కల్పించాలని వెంకన్న డిమాండ్ చేసారు.

## ఐసీఏఆర్‌లో ఎన్‌జీ రంగా వ్యవసాయ ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభ

**మడకశిర-నవభూమి:** మడకశిర ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులు ఎంటెక్‌లో ప్రవేశం కోసం జూన్ నెలలో జరిగిన(ఐసీఏఆర్, ఏఆర్ఎఫ్) జాతీయస్థాయి ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించారు.

కళాశాలలో 10 మంది విద్యార్థులు జాతీయస్థాయిలో 100లోపు ర్యాంకులు సాధించి ప్రతిభను చాటారు. కళాశాల ఆచార్యుల ప్రోత్సాహం, మంచి ఉత్తీర్ణతకు అవసరమైన సలహాలు, సూచనలు ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు సాధ్యమైందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**యాజమాన్య పద్ధతులు పాటించి అధిక లాభాలు సాధించేలా చూస్తా.**.మా స్వగ్రామం సుంకిరెడ్డిపల్లి, మడకశిర మండలం. తల్లిదండ్రులు తిమ్మారెడ్డి, గీత. వ్యవసాయం పనులు చేస్తున్నారు. ఐసీఏఆర్ ప్రవేశపరీక్షలో 331 ర్యాంకు వచ్చింది. నీటి యాజమాన్య పద్ధతులు పాటించి తక్కువ ఖర్చుతో అధికలాభాలు వచ్చేలా అధునాతన యంత్ర ఆవిష్కరణలు చేసి రైతులకు అందించి అభివృద్ధికి కృషి చేస్తా. రెండేళ్ల క్రితం చింత ప్రాసెసింగ్ యంత్రాన్ని తయారుచేసి రైతులకు అవగాహన కల్పించాం. త్వరలో రైతులకు అందుబాటులోకి తెస్తాం.- ఇందు

**అన్నదాతలకు అండగా నిలుస్తా**

మా స్వగ్రామం గుంతకల్లు. తల్లిదండ్రులు ఈరన్న, లలిత. డెయిరీ నిర్వహిస్తున్నారు. ఐస్మీఏఆర్‌లో 83వ ర్యాంక్ వచ్చింది. ఉమ్మడి జిల్లాలో రైతులు నష్టాలను చవిచూస్తున్నారు. ఎంటెక్ అనంతరం వ్యవసాయంలో రైతులకు ఉపయోగపడే కొత్త విత్తన వంగడాలు, తక్కువ పెట్టుబడితో మంచి లాభాలు సాధించేలా కృషి చేస్తా. లోకిత

**లాభసాటిగా మార్చేందుకు కృషి**

మా స్వగ్రామం కర్నూలు. తల్లిదండ్రులు బాలమల్లయ్య, నాగమణి. ఐస్మీఏఆర్ ప్రవేశపరీక్షలో జాతీయస్థాయిలో 573వ ర్యాంకు సాధించాను. ఎంతో సంతోషంగా ఉంది. ప్రొఫెసర్ల మంచి విద్యాబోధన, ఎంటెక్‌లో ర్యాంకు సాధించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తగా ఎదిగి వ్యవసాయ రంగానికి సేవలందిస్తా - మంజునాథ్

**శాస్త్రవేత్తగా రాణిస్తా..**

మా స్వగ్రామం నెల్లూరు. అమ్మానాన్న వెంకటరమణయ్య, ఆదిలక్ష్మి. మాది వ్యవసాయ కుటుంబం. ఐసీఏఆర్ ప్రవేశ పరీక్షల్లో జాతీయ స్థాయి 54వ ర్యాంకు వచ్చింది. ఎంతో సంతోషంగా ఉంది.

# అంగనవాడి కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు




**మాడుగుల అక్టోబర్ 3 నవ భూమి** మాడుగుల మండలంలోని, యంకే వల్లాపురం గ్రామంలో అంగన్వాడీ సూపర్వైజర్ ఏలుసూరి ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారం మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు బాలింతలకు ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కిషోర్ బాలికలకు పోషకాహార కార్యక్రమంలో భాగంగా చిరు ధాన్యాలతో కూడిన రాగులు, గంట్లు, ఉలవలు, కొర్రలు , ఆకుకూరలు , మునగాకు, గోంగూర, పాలకూర , బచ్చలి తదితర కూరగాయలు పండ్లు ఆహారంలో ఉండేలాగా చూసుకోవాలి అని అవగాహన కల్పించారు. బాలింతలకు గర్భవతులకు బాల సంజీవని కిట్టును ఉచితంగా అందిస్తున్నామన్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు పరిసరాల పరిశు భ్రత పై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ప్రజలు అంగన్వాడీ కార్యకర్తలు చిన్న పిల్లలు అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమలాకర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కళ్యాణ్ కుమార్ రెడ్డి



**నెల్లూరు,అక్టోబర్ 2,(నవభూమి)::**తెలుగుదేశం పార్టీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన వందలాదిమంది అభిమానంతో సందడి వాతావరణంలో కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. కోడూరు కమలాకర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి.. శాలువాతో సత్కరించి.. తెలుగుదేశం పార్టీ నాయకులు దువ్వూరు కళ్యాణ్ కుమార్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**మాడుగుల అక్టోబర్ 3 నవ భూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాడుగుల లోని గాంధీ పార్క్ సమీపం లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకట రాజారాం మాట్లాడుతూ గాంధీజీ సేవలు మరువలేనివి అని , స్వాతంత్ర్య ఉద్యమం లో ఆయన చేసిన పోరాటం ప్రతిమలు గురించి గుర్తు చేసుకున్నారు. భారత దేశానికి బ్రిటిష్ వాళ్ళ నుంచి స్వాతంత్ర్యం తీసుకురావడానికి గాంధీజీ అహింసా మార్గాన్ని ఎంచుకున్నారు అని అన్నారు. అలాగే ఉప్పు సత్యాగ్రహం ద్వారా గాంధీజీ చేసిన ఉద్యమాలు చేసి 1947 ఆగస్టు 15 వ తేదీన భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అని అన్నారు. గాంధీజీ అహింసా మార్గం ఆయన సిద్ధాంతాలతో యువత నడుచుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి , మాజీ ఉప సర్పంచ్ శ్రీనాధు శ్రీనివాస రావు, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ రంజిత్ వర్మ , జనసేన పార్టీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి రొబ్బా మహేష్ సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు , వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు







**నెల్లూరు,అక్టోబర్ 2,(నవభూమి)::**తెలుగుదేశం పార్టీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నెల్లూరు నగరంలోని లెక్చరర్స్ కాలనీలో ఉన్న కోడూరు కమలాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి.. ఆయన ఇంటి దగ్గర తెలుగుదేశంపార్టీ పలువురు నాయకులు,వందలాదిమంది అభిమానులు చేరుకొని.. భారీకేకులు కట్ చేసి.. శాలువాలతో సన్మానించి.. పుష్పగుచ్ఛాలు అందజేసి.. కోడూరు కమలాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముచ్చకాయల వేణుయాదవ్ ఆధ్వర్యంలో 1వ,2వ డివిజన్ ల వందలాది మంది యువ అభిమానులు మేలతాళాలతో.. బాణసంచా కాలుస్తూ.. భారీ కేకును కట్ చేసి.. భారీగజమాలతో,శాలువాలతో సత్కరించి.. కోడూరు కమలాకర్ రెడ్డికి సురేంద్ర,కాకర్ల వెంకటేశ్వర్లు,రమేష్,కిరణ్,రాంబాబు సాయిలు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. వందలాదిమంది అభిమానులతో కోడూరు కమలాకర్ రెడ్డి ఇంటి వద్ద సందడి వాతావరణం కనిపించింది.

# మాడుగులలో గ్రామ సభలో సమస్యల ఏకరువు

**మాడుగుల అక్టోబర్ 3 నవ భూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల గ్రామ సభ ను బుధవారం స్థానిక పాల డైరీ ఆవరణ లో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభ లో గ్రామస్తులు పలు రకాల సమస్యలను గ్రామ సభ లో ఏకరువు పెట్టారు. నియోజక వర్గ కేంద్రం అయిన మాడుగుల లో బస్ కాంప్లెక్స్ వృథాగా ఉండిపోయినదని , దాని నీ తిరిగి పునఃప్రారంభం చేయాలని కోరారు. అలాగే గ్రామ లోని దొర్ల వీధిలో గల మంచి నీటి ట్యాంక్ వద్ద నీరు వృథాగా పోతుందని గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం గ్రామ సభ లో గ్రీన్ అంబసిడర్లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ వెంకట రాజారాం , సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ జవ్వాది వరహాలు , పంచాయితీ సిబ్బంది , టీడీపీ పట్టణ అధ్యక్షుడు రంజిత్ వర్మ , జనసేనా విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి రొబ్బా మహేష్ , కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# వారాహి సభను జయప్రదం చేయండి

జగదీష్, భాగ్యలక్ష్మి





**తిరుపతి–అక్టోబర్2(నవభూమి)** నేడు తిరుపతిలో ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న వారాహి సభకు శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు, జన సైనికులు, కూటమి నాయకులు, ప్రజలు తప్పక పాల్గొని విజయవంతం చేయాలని రేణిగుంట జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు దేవలం జగదీష్ రాయల్, పట్టణ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

# పెద్దపంజాణి సచివాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**పెద్దపంజాణి నవభూమి అక్టోబర్ 2** పెద్దపంజాణి గ్రామపంచాయతీ యందు సర్పంచ్ అఖిల జాఫర్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకను పురస్కరించుకొని సర్పంచ్ అఖిలా జాఫర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడమైనది పెద్దపంజాణి ఎస్ డబ్ల్యూ పిసి శేడ్ రీ రీ ఏనాగురేషన్స్ మరియు గాంధీ జయంతి సందర్భంగా గ్రామసభ సర్పంచ్ గారి అధ్యక్షణ నివర్వహించడమైంది స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ ఇందులో చెత్త నుండి సంపద తయారు కేంద్రమును రీ ఇనాగురేషన్ చేయడమైనది ఈ గ్రామసభ కు మండల విస్తరణ ఈఓపిఆర్డి అధికారి పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం వీఆర్వో సుబ్రహ్మణ్యం సచివాలయ సిబ్బంది, ఆశాలు, సంఘమిత్రలు, మాజీ జడ్పీటీసీ చెంగారెడ్డి ఉపసర్పంచ్ త్రివేణి జైసింహ వార్డ్ మెంబర్ ఇమ్రాన్ చిన్నప్ప తెలుగు దేశం నాయకులు వేణుగోపాల్ రెడ్డి మంజునాథ్ శ్రీనివాసులు హాజరైనారు



